బీసీల కోసం పోరాడే జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా నిలుద్దాం

బడుగులను అవహేళన చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి తీరాల్సిందేనంటున్న బీసీ సంఘాలు

బడుగుల గొంతుక కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిద్దామని బీసీ సంఘాలు పిలుపునిస్తున్నాయి. రాజకీయాలకతీతంగా బీసీలు ఏకమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని కుట్రలు చేసినా.. లోక్‌సభ ఎన్నికల్లో తిప్పికొడతామని స్పష్టం చేస్తున్నారు. బీసీల ఓట్లు లేనిదే ఏ పార్టీకీ మనుగడ ఉండదన్న విషయాన్ని ఈ ఎన్నికల్లో రుజువు చేసి చూపించాలని నేతలు పేర్కొంటున్నారు.

ముఖ్యంగా బడుగులను అవహేళన చేస్తున్న రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేస్తున్నారు. బీసీల శక్తిని, చైతన్యాన్ని ప్రదర్శించి ఆయా పార్టీల నేతల నోళ్లను మూయించాలని చెబుతున్నారు. బీసీల కోసం పోరాడే వ్యక్తులే కరువయ్యారని.. ఈ పరిస్థితుల్లో బీసీల హక్కుల కోసం పోరాడేందుకు బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఎంపీగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావిస్తున్నారు.

- రంగారెడ్డి, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ)

బడుగుల గొంతుక కాసాని

బీసీ నాయకుడిని గెలిపించుకుందాం

చేవెళ్ల ఎంపీగా బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు బీఆర్ఎస్ పార్టీ ఆరు పార్లమెంట్ సీట్లు కేటాయించడం సంతోషకరం. బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న కేసీఆర్.. బడుగు, బలహీన వర్గాల నేతకు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించారు. ఈ అవకాశాన్ని బీసీ సోదరులంతా సద్వినియోగం చేసుకొని కాసానిని గెలిపించి పార్లమెంట్‌కు పంపిద్దాం.

- మంగళి కరుణాకర్, కక్కులూర్, షాబాద్ మండలం

చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చాటాలి

చేవెళ్ల గడ్డపై ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలి. బీసీలంతా ఐకమత్యంగా ఉండి, కాసాని గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి. మన సత్తా ఏంటో ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవం ఉన్న జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే బీసీల సమస్యలపై పోరాటం చేస్తారు.

- దయాకర్‌చారి, దామర్లపల్లి, షాబాద్ మండలం

బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే నాయకుడు కాసాని

ఉమ్మడి జిల్లా అభ్యున్నతికి ఎంతో కృషి చేసి బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్. కాసాని లాంటి నాయకుడు పార్లమెంట్‌లోకి వెళ్లే నిరుపేదలు అభివృద్ధి చెందుతారు. బీసీలందరూ కలిసి కట్టుగా కాసాని జ్ఞానేశ్వర్ వెంటే ఉండాలి. బీసీ నాయకుడిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తాం.

- ఎం.కిష్టయ్య అంగడిచిట్టంపల్లి, పూడూరు మండలం

జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం

బీసీ నాయకుడైన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీసీ సామాజిక వర్గానికి మొండిచేయి చూపగా.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసానికి టికెట్ ఇచ్చారు. కాసాని గతంలో ఉమ్మడి రంగారెడ్డిలో అనేక హోదాల్లో బీసీ వర్గాలకు చెందిన నాయకులను చైతన్యపర్చారు. బీసీ మేధావులు, విద్యావంతులు, యువకులు బీసీ అభ్యర్థిని గెలిపించి మన ఐక్యతను చాటాలి.

- జావిద్, మన్నెగూడ, పూడూరు మండలం

బీసీల సత్తా ఏమిటో చూపిద్దాం

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మొదటి నుంచి ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అనేక మంది బీసీలకు బీఆర్ఎస్ చేయూతనందించింది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు టికెట్‌ను కేటాయించి బీసీల ఆత్మగౌరవాన్ని నిలిపింది. బీసీలంతా రాజకీయాలకతీతంగా కాసానిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- మల్లేశ్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, మణికొండ

రాజకీయాలు పక్కనబెట్టి గెలిపించి చూపిస్తాం

బీసీలను తక్కువచేసి మాట్లాడిన మోహన్‌రెడ్డిలాంటి వాళ్లు చాలామందే ఉన్నారు. కానీ బీసీల్లో ఐక్యత లోపించింది నిజమే.. ఇకనైనా రాజకీయాలను పక్కనబెట్టి చేవెళ్ల గడ్డపై బరిలో ఉన్న కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుని సత్తా చాటుదాం. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటువేసి మన ఐక్యతను చాటిచెప్పాలి. అగ్రకులాల నేతలు మనందరినీ ఓటు రాజకీయాలకు బలిపశువుల్లా వాడుకుంటున్నారు.

- కొంతం లక్ష్మణ్‌గౌడ్, ఎండీ, కేఎల్ ఇన్‌ఫ్రా, మణికొండ

జ్ఞానేశ్వర్‌తో బీసీల అభివృద్ధి

96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహా నేత జ్ఞానేశ్వర్. ఈ ఎన్నికల్లో బీసీలందరం ఏకమై పార్టీలకతీతంగా బీసీ బిడ్డను గెలిపించుకోవాలి. అందుకు కారు గుర్తుకు ఓటు వేసి బీసీల శక్తి, చైతన్యం నిరూపించుకోవాలి. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ పార్టీలు మారే నేతలకు మనం ఓటు వేయొద్దు.

- రాంచందర్, తాండూరు

జ్ఞానేశ్వర్ విజయం ఖాయం

చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను కేసీఆర్ ప్రతిపాదించిన సందర్భంగా గెలిపించుకుందాం. కాంగ్రెస్, బీజేపీల రెడ్డీ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా మన బీసీ ముద్దు బిడ్డను భారీ మెజార్టీతో గెలిపించుకునే తరుణం వచ్చింది. బీసీల ఓట్లతో ఇరు పార్టీల నాయకులకు తగిన గుణపాఠం నేర్పుదాం. ఓటు దెబ్బతో బీసీల ఐక్యతను చాటి మన జ్ఞానేశ్వర్ అన్నను గెలిపించి పార్లమెంట్‌కు పంపుదాం.

- కాశయ్య, బీసీ యువ రైతు, మల్లేపల్లి, దోమ మండలం

బీసీలు సిద్ధం కావాలి

రాజకీయాలకతీతంగా బీసీలు సిద్ధమై బీసీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలి. బీసీలందరూ ఐక్యతగా ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం. ఇష్టానుసారంగా మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి బీసీలంటే ఏమిటో రుచి చూపించాలి. కాసానిని ఎంపీగా గెలిపించి పార్లమెంటులో తెలంగాణ గొంతుక వినబడేట్లు చేయాలి.

- బుడ్డోల్ల నరేందర్‌గౌడ్, గౌడ సంఘం నాయకుడు, కందుకూరు

కాసానిని గెలిపిస్తేనే న్యాయం జరుగుతుంది

బీసీల ఐక్యత లేకుండా ఇతరులు కుట్రలు చేస్తుండ్రు. అన్ని కులాల కంటే బీసీలు ఎక్కువ శాతం ఉన్నారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా అనేక సేవలు చేసిండ్రు. ఆయనను గెలిపిస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. కాసానిని గెలిపించి బీసీలంతా ఒక్కటేనని నిరూపిద్దాం.

- కాకి దశరథ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకుడు, కందుకూరు

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం

నిస్వార్థంతో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి నిరంతరాయంగా పోరాడుతున్న కాసాని జ్ఞానేశ్వరన్న గెలుపు ఖాయం. స్వలాభం కోసం పార్టీలు మారి, టికెట్లు తెచ్చుకున్నంత మాత్రాన ప్రజలు ఆదరిస్తారనుకోవడం అవివేకం. తప్పుడు మాటలు, వాగ్దానాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే నాయకులకు ప్రజలు బుద్ధిచెబుతారు.

- నరేందర్ భల్లా, చందానగర్

బీసీ అభ్యర్థిని గెలిపిద్దాం

చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. ఎన్నో ఏండ్లుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ, బీసీల అభ్యున్నతికి పోరాటం చేస్తున్న వ్యక్తిని పార్లమెంట్‌కు పంపిద్దాం. ప్రజా సేవ చేస్తామంటూ ముసుగేసుకుని తమ వ్యాపారాలను వృద్ధి చేసుకునే మోసగాళ్ల డిపాజిట్లు గల్లంతయ్యేలా.. జ్ఞానేశ్వరన్నను గెలిపిద్దాం.

- ప్రవీణ్, శంకర్‌నగర్, చందానగర్

బీసీల ఐక్యతను చాటుదాం

చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి బీసీల బలం చూపిస్తాం. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీసీలను పట్టించుకోవడంలేదు. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్పా.. వారికి రాజ్యాధికారం ఇవ్వడంలేదు. 96 బీసీ కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి హక్కుల కోసం పోరాటం చేసిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కే దక్కింది.

- నర్సింహులు, బొపునారం, బంట్వారం

బీసీ నాయకున్ని గెలిపించుకుందాం

అన్ని ఎన్నికల్లో ఇతర వర్గాల వారికి ఓట్లు వేసిన బీసీలు ఈసారి బీసీ అభ్యర్థికి ఓటు వేసుకునే చక్కటి అవకాశం వచ్చింది. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలి. పార్లమెంటులో తెలంగాణ గొంతుకను వినిపించేలా చేయాలి.

- నర్సింహులు, వికారాబాద్

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- బీఆర్ఎస్‌లో తిరిగి చేరిన మహిళా నేత

ఎస్‌కే బీబీకీ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, ఏప్రిల్ 20 : ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండకు చెందిన మహిళా నేత తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం ఎమ్మెల్యే గాంధీ తన నివాసంలో మహిళా నేత ఎస్‌కే బీబీకీ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిఖార్సయిన కార్యకర్తలెవరూ గులాబీ జెండాను వీడిపోరన్నారు. పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. బూటకపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల అనంతరం గులాబీ జెండా మళ్లీ పుంజుకుంటుందన్నారు. కార్యక్రమంలో సంతోష్‌రావు, కాశీనాథ్‌యాదవ్, శ్రీనివాస్,కిషన్, మంజుల పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం..

- బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పిలుపు

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో చర్చిస్తున్న మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి

దుండిగల్, ఏప్రిల్ 20 : లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ఎమ్మెల్సీ, పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్‌రాజు పిలుపునిచ్చారు. శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్సీ రాజుతో రాగిడి లక్ష్మారెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈనెల 24న రాగిడి నామినేషన్ వేయనున్నారని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతోపాటు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. లక్ష్మారెడ్డిని గెలిపించుకునేందుకు కార్యకర్తలు కృషిచేయాలని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు.

అభివృద్ధిని గుర్తించి బీఆర్ఎస్‌ను గెలిపించండి

- మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి సతీమణి రజనీ

అంబేద్కర్‌చౌరస్తా వద్ద మార్నింగ్ వాకర్స్‌తో మాట్లాడుతున్న రాగిడి రజనీ, డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, తదితరులు

దుండిగల్, ఏప్రిల్ 20 : బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తించి పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి రాగిడి రజనీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, సేవాతత్పరత కలిగిన లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. అంతకుముందు స్థానికంగా ఏర్పాటు చేసిన ఉచితవైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, కార్పొరేటర్లు బాలాజీనాయక్, జ్యోతిరెడ్డి, బీఆర్ఎస్ నిజాంపేట్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, మహిళా అధ్యక్షురాలు అర్పిత, నాయకులు మధుసూధన్, ముత్యాలు, మంజునాథ్, యశ్వంత్, మురళీ, సాంబశివరెడ్డి, దశరథ్, స్వామి, దివాకర్‌రెడ్డి, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్ గ్యాలరీలో చిత్ర ప్రదర్శనలు

కొండాపూర్, ఏప్రిల్ 20 : మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో శనివారం పలు పెయింటింగ్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిత్రకారుడు వీ లక్ష్మణ్ 'నేచర్ విత్ హ్యూమన్ ఫేస్' పేరుతో ఏర్పాటు చేసిన సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను సినీ నిర్మాత, దర్శకుడు లయన్ డాక్టర్ సాయివెంకట్, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ ప్రెసిడెంట్ ఎంవీ రమణారెడ్డి, సీనియర్ ఆర్టిస్ట్ విజయ్ కుమార్ ప్రదర్శనను ప్రారంభించారు. ప్రదర్శనలో 27 చిత్రాలను ఆదివారం వరకు ఉంచనున్నట్లు తెలిపారు. దేశంలోని చిత్రకారులు వేసిన 41 చిత్రాలతో 'అన్ ఇంక్లూజివ్ ఆర్ట్ ఎగ్జిబిషన్' పేరుతో చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన ఈనెల 23 వరకు కొనసాగించనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

25 నుంచి చిన్నారులకు వేసవి శిక్షణ తరగతులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 20 : భారతీయ కళలను నేర్చుకోవడం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని సంకల్ప కళా నిలయం సెక్రటరీ చిగిచెర్ల కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ గుమ్మడి జనార్దన్ అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ కాలనీలోని కృష్ణసింధూరి లలిత కళా నిలయంలో ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న వేసవి శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. చిన్నారుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు తాము ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు 93971 33337/040-23053266 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాకారులు రమణ, ప్రకాశ్, శ్రీధర్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'శివశివానీ'లో హ్యూమన్ రీసోర్స్‌పై సదస్సు

సదస్సులో పాల్గొన్న ప్రముఖులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20: శివశివానీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, కొంపల్లి విద్యాసంస్థల ఆవరణలో శనివారం హెచ్‌ఆర్ కంక్లేవ్(సదస్సు) జరిగింది. సదస్సులో మార్కెటింగ్, హ్యూమన్ రీసోర్సెస్, బిజినెస్ అనలిటిక్స్, ఫైనాన్స్, పాఠ్యప్రణాళికలపై సుదీర్ఘ చర్చలు సాగాయి. వివిధ సంస్థల నుంచి 110 మంది ప్రముఖులు హాజరై తమ అనుభవాలను పంచుకున్నారు. సిగ్నిటీ వైస్ ప్రెసిడెంట్ కరుణ వెంపల మాట్లాడుతూ డిజిటల్ యుగంలో భవిష్యత్ తెలియజేసే ఆటోమేషన్, ఏఐ రిమోట్ వర్క్ పరిశ్రమలను పునర్నిర్మించడంతోపాటు కొత్త నమూనాలను రూపొందించి మానవ సంబంధాలు, సాంకేతిక పురోగతిని సాధించాలన్నారు. అనంతరం ఇండియా గ్రాడ్యుయేట్ టాలెంట్ ప్రోగ్రాం వెర్చుసా కన్సల్టింగ్ సర్వీసెస్ డైరెక్టర్ మేక వెంకటచలపతి, రిక్రూట్‌మెంట్ లీడర్ సోనియా సహ్గల్, బిజినెస్ అనలిస్ట్ కిరణ్‌కుమార్ పలు సూచనలు చేశారు. శివశివానీ అసోసియేట్ డిప్యూటీ ప్రెసిడెంట్ శైలేష్‌సంపతి, వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, డైరెక్టర్ ఎస్‌వీ రమణారావు పాల్గొన్నారు.

మద్యం తాగొద్దన్నందుకు వ్యక్తి ఆత్మహత్య

కొండాపూర్, ఏప్రిల్ 20 : మద్యం తాగొద్దన్నందుకు భార్యతో గొడవ పడిన భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ భానుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన మోరి రాజు(32), భార్య, ముగ్గురు కూతుళ్లతో కలిసి నివాసం ఉంటున్నాడు. సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసైన రాజు గత కొద్దిరోజులుగా డ్యూటీకి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చిన రాజుతో భార్య ప్రియాంక మద్యం తాగవద్దని గొడవ పడింది. దీంతో అర్ధరాత్రి తాను నిద్రిస్తున్న గది పైకప్పు హుక్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన ప్రియాంక పోలీసులకు సమాచారం అందించింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తాగి వాంతులు చేసుకుని యువకుడి మృతి

కొండాపూర్, ఏప్రిల్ 20 : మద్యం సేవించిన ఓ యువకుడు వాంతులు చేసుకుని మృతిచెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అస్సాం రాష్ట్రం ఉత్తర లిఖింపూర్ జిల్లా పానిగావ్ గ్రామానికి చెందిన సీమంత దత్త రెండు నెలల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా దత్త రూమ్‌మేట్ ప్రభాకర్ డొరువా శుక్రవారం రాత్రి 10:30 గంటలకు ఫోన్ చేయగా కేశవనగర్‌లో ఉన్నట్లు తెలిపాడు. అక్కడికి వెళ్లి చూడగా మద్యం మత్తులో దత్త వాంతులు చేసుకుంటూ కనిపించాడు. రూమ్‌కు వెళదామనగా నేను తర్వాత వస్తానంటూ అక్కడే ఉండిపోయాడు. అర్ధరాత్రి తర్వాత తీవ్రంగా వాంతులు చేసుకుని మృతిచెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్సీకి వినతులు

దుండిగల్, ఏప్రిల్ 20 : ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజును శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు, పార్టీ నేతలు, సంక్షేమ సంఘాల నాయకులు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీని కోరారు.

పోలీసుల తనిఖీలు.. రూ. 54.52 లక్షలు సీజ్

మూసాపేట, ఏప్రిల్ 20: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కూకట్‌పల్లి పోలీసులు, బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. శనివారం కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలోని అల్లూరి కాంప్లెక్స్ వద్ద ఇటాచీ క్యాష్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ వాహనాన్ని తనిఖీ చేయగా రూ. 54.52 లక్షల నగదు లభించింది. ఇటాచీ వాహన సెక్యూరిటీ గార్డ్ మహ్మద్ ఖలీల్(21),కస్టోడియన్ పి.నగేశ్(22)లను అదుపులోకి తీసుకుని విచారించారు. పలు ఏటీఎంలలో క్యాష్ జమచేసేందుకు వెళ్తున్నట్టు తెలిపారు. సరైన ధ్రువీకరణ పత్రాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.

'రావూస్'లో స్పోర్ట్స్ మీట్

దూలపల్లి రావూస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో శనివారం గ్రూప్ స్కూళ్ల స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. విద్యార్థులకు టెన్సిస్, ఆర్చరీ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. స్కూల్ సీఈఓ నిఖల్‌రావు, బ్రాంచ్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, వైస్‌ప్రిన్సిపాల్స్, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

- కుత్బుల్లాపూర్

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE COURT CUM XII ADDL METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI AT:KUKATPALLY
O.S.No: 77 OF 2023
Between:
Mohammed Zafar Khan, ...Plaintiff
And
Chilkoor Prem Kumar ...Defendants
To,
Sri. Kommu Vasu, S/o: Not Known,Age: 35 Years, Occ: Employee,R/o:HNo:5-5-8/23, Kommangadda, Sangeetha Nagar, Kukatpally (village), Kukatpally (Mandal), Medchal-Malkajgiri, Telangana(Defendant No:4)
Where as the above named plaintiff has filed the above Suit for Declaration and cancellation against you as Defendant No:4 and prayed togrant a Decree of Perpetual Injunction, Please take notice that the Hon'ble Court has directed to publish this notice, to enable you to appear before-The Court Of The Hon'ble I Addl Junior Civil Judge Court Cum XII Addl Metropolitan Magistrate Medchal-Malkajgiri At:Kukatpallyin the above suit as such this Hon'ble court pleased to post the above suit on 26.04.2024 for your appearance
Therefore you are hereby requested to appear before theCourt Of The Hon'ble I Addl Junior Civil Judge Court Cum XII Addl Metropolitan Magistrate Medchal-Malkajgiri At:Kukatpally at:10:30 AM on 26.04.2024 in person or by pleader duly instructed to answer the claim, failing which the said suit will be heard and determined ex-parte.
(By order of the Court)
M/s. Aditya Law Firm, Laxmikantham T Vukkalkar, Pawan T Vukkalkar
Advocates 9704829022

వీధి కుక్కలకు తాగునీటి తొట్టెలు ఏర్పాటు చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 20 : వేసవిలో వీధికుక్కల కోసం తాగునీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష సూచించారు. శనివారం కేపీహెచ్‌బీ కాలనీ మెట్రో స్టేషన్‌లో వీధి కుక్కలతో ఎదురవుతున్న సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛంద సంస్థలు, జంతు ప్రేమికుల సహకారంతో సర్కిళ్లలో తాగునీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ సుగుణానందన్‌రెడ్డి,వెటర్నరీ డాక్టర్ లింగస్వామి, డీసీలు రమేశ్, కృష్ణయ్య, ఏఎంవోహెచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షల కోసం వచ్చి.. వ్యక్తి అదృశ్యం

అదృశ్యమైన సిద్ధిరాములు(ఫైల్)

దుండిగల్,ఏప్రిల్ 20 : వైద్యపరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా హౌసులపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో నివాసముంటున్న బి.సిద్దిరాములు(52), దుర్గమ